



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

సోమవారం | 7 జులై 2025 | పేజీలు 8

- ఏడాది పాలనలోనే ప్రజలకిచ్చిన హామీలు అమలు
- ఐదేళ్ల జగన్ పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం చేశాం
- ఆర్థిక సంక్షోభంలో కూడా సూపర్ సిక్స్ పథకాలు అమలు
- పి-4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- మర్లపాడులో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

## కూటమి పాలనలో ప్రజలంతా సుభిక్షం

టంగుటూరు, మేజర్‌న్యూస్ : ఐదేళ్ళ జగన్ పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం మండలంలోని మర్లపాడులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డా.స్వామి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. ఫించన్ రూ.వెయ్యి పెంచడానికి



జగన్‌కి 5 ఏళ్లు పడితే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛన్ రూ.4 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తాం. మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం, కానీ జగన్ గత 5 ఏళ్ల పాలనలో కనీసం ఒక్క టీచర్ పోస్ట్ భర్తీ చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్‌తో

మిగతా 3లో



ఇచ్చిన ప్రతి హామీని

## అమలు చేస్తున్నాం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో నిర్విరామంగా కొనసాగుతన్న 'సుపరిపాలనలో తొలి అడుగు'కి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. స్థానిక శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌కు ప్రజలు సాదర స్వాగతం పలుకుతున్నారు. ఆదివారం నగరంలోని 47, 48వ డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో పాల్గొన్నారు. డివిజన్ సరస్వతి శిశుమందిర్ స్కూల్ వద్ద నుండి భాగంగా ఇంటి ఇంటికి ప్రచారం చేపట్టారు. అదే విధంగా 48వ డివిజన్ చంద్రయ్య నగర్ వద్ద నుంచి చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనపై ముద్రించిన కరపత్రాలను కాలనీమహిళలకు పంచి పెట్టారు. ఏడాది పాలనలో సిఎం చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందించారని వివరించారు. ఆర్థిక సంక్షోభంలో కూడా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు. ఏడాది పాలనలో ఒంగోలు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

- సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రంలో సుపరిపాలన
- ఏడాది పాలనలోనే ఒంగోలు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరం
- రానున్న రోజుల్లో ఒంగోలును ఇంకా అద్భుతంగా తీర్చిదిద్దుతాం
- 47, 48 డివిజన్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే దామచర్ల



## 'వెలుగు'లో చీకటి రాజ్యం!!

- టిడిపిలోనూ అందని శ్రీనిధి
- దిగ్బంధంలో పామూరు వెలుగు
- బ్లాక్ లిస్టుతో రుణాల స్తంభన
- రుణం అడిగితే 'బ్లాక్' సమాధానం

పామూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు మారినా పామూరులో శ్రీనిధి పథకం దుస్థితి మారలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి ఏడాది గడిచినా పామూరు వెలుగు కార్యాలయంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు శ్రీనిధి రుణాలు అందక లబ్ధిదారులు ఆవేదనలో ఉన్నారు. పేద మహిళలకు ఒక్క రూపాయి కూడా అందలేదు. గత ప్రభుత్వంలో జరిగిన భారీ అక్రమాలు, కుంభకోణాలే దీనికి కారణం. అధికారుల అసమర్థత, అవినీతి వల్ల పథకం లక్ష్యం పక్కదారి పట్టిందని మహిళలు చెబుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలి. గత ప్రభుత్వంలో శ్రీనిధి పథకంలో అవినీతి లక్షల్లో ప్రభుత్వ ధనానికి గండి కొట్టింది. అర్హులను పట్టించుకోకుండ తమ అనుయాయులకు రుణాలు కట్టబెట్టారు. ఆ అక్రమాల రికవరీ జరగడం లేదు. ఇప్పుడు ఆ పాపం అమాయక మహిళలకు శాపంగా మారింది. కొన్ని గ్రూపులు రుణాలు చెల్లించకపోవడంతో పామూరు వెలుగు కార్యాలయం బ్లాక్ లిస్ట్‌లోకి చేరింది. దీంతో కొత్త రుణాలు మంజూరు చేయలేని నిస్సహాయ పరిస్థితిలో అధికారులు ఉన్నారు. లోన్లు తీసుకోని మాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు వాళ్లు తీసుకుంటే మాకేం సంబంధం అని మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించకుండా నిరపరాధులను శిక్షిస్తున్న అధికారుల తీరుపై జిల్లా ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించాలని కోరుతున్నారు. రుణాలు తీసుకొని చెల్లించకుండా ఉన్నవారిని పట్టుకుని బకాయిలు వసూలు చేయాల్సిన ప్రాథమిక బాధ్యత వెలుగు అధికారులదే. కానీ ఆ దిశగా ప్రయత్నాలే లేవు. పాత బకాయిలున్నాయి ఇవ్వలేము అంటూ చేతులు దులుపుకుంటున్నారు. ఈ మొత్తం శ్రీనిధి వ్యవహారంపై పామూరు వెలుగు కార్యాలయంలో ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు వెంటనే శ్రీనిధి రుణాలు మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి మార్గం సుగమం చేయాలని మహిళలు కోరుతున్నారు.

## ఫ్లోరైడ్ సమస్యకు విముక్తి కల్పించేందుకు చర్యలు: ఎమ్మెల్యే ఉగ్ర

4 లో...

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామం నందలి గీతా జ్ఞాన మందిరంలో వేములపల్లి వనజాక్షమ్మ ఆధ్వర్యంలో ఆషాడ మాస తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం వేకువఝామున శ్రీ కృష్ణ భగవానునకు పుష్పాలతో అష్టోత్తరశతనామ పూజలు నిర్వహించారు. ఉదయం గం 6 ల నుండి సాయంత్రం గం 6 ల వరకు భట్టిప్రోలు శ్రీ గుండి పార్వతమ్మ తల్లి భజన మండలి ఆర్గనైజర్ రామిశెట్టి వరలక్ష్మి, మొలబంటి సుమలత ల ఆర్గనైజర్ల ఆధ్వర్యంలో,అనంతరం కోటిపల్లి కి చెందిన శ్రీ సీతారామాంజనేయ భజన మండలి ఆర్గనైజర్ ప్రసాదం నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో మరియు కొల్లిపర గ్రామానికి చెందిన శ్రీ సత్య సాయి భజన మండలి ఆర్గనైజర్ సంజీవరెడ్డి ల ఆధ్వర్యంలో అర్థ ఏకావహం"హరే రామ హరే కృష్ణ"భజన కాలక్షేపం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు యలాప్రగడ సీతాపతిరావు,తదితర భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమాలను గీతా జ్ఞానాశ్రమ వాస్తు పండిట్ వంగర చలమయ్య సిద్ధాంతి,క్రాప రవికుమార్ లు పర్యవేక్షించారు.



## ఏకలవ్య జన్మదిన వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గురువు లేకుండా విలువిద్యను నేర్చుకున్న మహనీయుడు ఏకలవ్యడని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలిపారు. ఏకలవ్య జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన నిజాంపట్నం ఎస్టీకాలనీలో ఆదివారం కాలనీవాసులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ గురువు లేకుండా గురువు ప్రతిమను ఏర్పరచుకొని విలువిద్యను అభ్యసించిన మహనీయుడు ఏకలవ్యుడు అని కొనియాడరు. అంతటి మహనీయుని పుట్టినరోజు కార్యక్రమాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించి కేకును కత్తిరించి పంపిణీ చేశారు. మరియు క్యాన్సర్ తో బాధపడుతున్న పేదవారికి బియ్యం, నిత్యవసర సరుకులు, పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం అధ్యక్షులు కాళేపల్లి గౌరీ శంకర్, గిరిజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, మెరైన్ బోట్ యూనియన్ ఉపాధ్యక్షుడు నరసింహామూర్తి నాయుడు, ఇమ్రాన్ ఖాన్, వి. వెంకటరమణ, వి, సత్యనారాయణ, సూరిబాబు, డి.బిక్షాలు, కే .నాంచారయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోటరీ గత కార్యవర్గానికి అభినందనలు

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ గత కార్యవర్గానికి అభినందన సభ స్థానిక రామ సుశీల నిలయంలో ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూతన రోటరీ అధ్యక్షులు పూర్ణచంద్రరావు,సెక్రటరీ అళహరి హరిప్రసాదు ట్రెజరర్ గురుశేఖర్ పాల్గొని వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య), పాత కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు చప్పిడి వీరయ్య, చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ లు గత సంవత్సరంలో రోటరీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి రోటరీకి మంచి పేరు తీసుకొచ్చారని పేర్కొన్నారు. వారిని శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు,విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పి ఎల్ వి నరసింహారావు, మన్నం త్రిమూర్తులు అద్దంకి లేవి ప్రసాద్, పి. ఉదయ భాస్కర్, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, అన్నంగి సుబ్బారావు, సంకా బాబు సయ్యద్ మౌలాలి, కొల్లా భువనేశ్వరి, అంజాద్ భాషా, పువ్వాడ రామకోటేశ్వరావు, ఊటుకూరు రామకోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మా విద్యాశ్రమంలో ఘనంగా తొలి ఏకాదశి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమం లో తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని శ్రీకృష్ణ పరమాత్మ కు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు ,కర్పూర యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన జీవివి రామారావు చేశారు. ఓంకార భగవద్వజం దివి శేషుబాబు ఎగురవేశారు. ఈ సందర్భంగా యల్లాప్రగడ సీతాపతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అకార ఉకార మకారములతో కూడుకున్న ఓంకారం "ఓంకారం ఇత్యేకాక్షరం బ్రహ్మ"సమస్త మంత్రాలకు ఓంకారం తల్లి లాంటిది ,ఓంకార నాదం పటిస్తే నాద బ్రహ్మలాపన పొందవచ్చు అని ఓంకారం యొక్క విశిష్టతని తెలియజేశారు. ఆషాడశుద్ధ ఏకాదశి తొలి ఏకాదశి శయన ఏకాదశి విష్ణుమూర్తి యోగ నిద్రలోకి వెళ్లే





రోజు రుషులు,మునులు ఆశ్రమ వాసులు చాతుర్మాస దీక్ష ప్రారంభించుకునే రోజు అని తెలిపారు. బ్రహ్మ విద్యాశ్రమంలో చాతుర్మాస దీక్ష ప్రారంభమైందని "ఓం శ్రీ గోపి జన వల్లభా యనమః"ఈ నాలుగు జప కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ అధ్యక్షురాలు బూర్లె అరుణ కుమారి తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షురాలు కోట యశోదా దేవి,పులికొండ దేవసేన ఆండాళ్లు,పులికొండ సీతారత్నం,బండి వెంకట్రావు,చెన్నగిరి పాపారావు,చుండూరు గోపాలకృష్ణమూర్తి,బూర్లె వెంకటేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు,ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి



హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లుచేసి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆది నారాయణ, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, పలువురు నాయకులు, స్థానికులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తత అవసరం: డాక్టర్ కేవీ బ్రహ్మయ్య

అద్దంకి, మేజర్‌న్యూస్: పెంపుడు జంతువల పట్ల పోషకులు అప్రమత్తంగా ఉండటం అవసరమని పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కే వి బ్రహ్మయ్య అన్నారు. ప్రపంచ జునోసిస్ సందర్భంగా స్థానిక పశువైద్యశాల వద్ద పెంపుడు జంతువులకు వివిధ రకాల టీకాలు వేశారు. ప్రధానంగా, పెంపుడు కుక్కల వలన మనుషులకు ఎలాంటి వ్యాధి సంక్రమించకుండా ర్యాబిస్ టీకా వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల్ని ప్రేమించడం, పెంచడం మంచి అలవాటే అయినప్పటికీ వాటి నుంచి ఎలాంటి హాని జరగకుండా చూసుకోవాలన్నారు. అద్దంకి పశువైద్యశాల వద్ద పశువులకు సంబంధించిన అన్నిరకాల టీకాలు సకాలంలో ఇస్తున్నామన్నారు. పోషకులు అప్రమత్తంగా ఉండటమే కాకుండా కుటుంబ సభ్యుల్ని కూడా అప్రమత్తం చేయాలన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు





వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఇమామే హసన్ ఇమామే హుస్సేన్ ఇమామే ఖాసీం వంశీకుల త్యాగనిరతికి ప్రతీకాగా మతసామరస్య అని జరుపుకునే మొహరం (పీర్ల పండగ) పెద్ద సరిగెత్తు వేడుకలను శనివారం రాత్రి వెల్లిగండలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు చావిడులు కొలువైన ఉన్న పీర్లకు విశిష్ట పూజలు చేశారు మండలంలోని కంకణంపాడు జంగా నరస పల్లి మొగులూరు తదితర గ్రామాల్లో భక్తులు కిటకటలాడారు అజరుతులకు ఎంతో నియామ నిష్టలతో భక్తులు ముక్కులు తీర్చుకున్నారు. కుల మత వర్గాల అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్ధనలు చేశారు ఈ సందర్భంగా ఆయా పేర్ల చావిడలను సుందరంగా అలంకరించారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పీర్ల చావిడిల వద్ద పీర్ల అగ్నిగుండ ప్రవేశం చేశాయి. అనంతరం పేర్లను వెల్లి గండ్ల పట్టణ పురవీధుల్లో తప్పెట్ల తాళాలతో ఊరేగించారు. అలాగే మండలంలోని జంగల్ నర్సాపల్లి కంగనపాడు మొగులూరు తదితర గ్రామాల్లో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి. శని వారం అర్ధరాత్రి దాటిన తర్వాత పీర్లు అగ్ని గుండ ప్రవేశం చేశారు ఆదివారం తెల్లవారు జామున అన్ని మఖాన్లలో (చావిడి)కు చెందిన పీర్లకు సలాంల కార్యక్రమంలోని స్థానిక బస్టాం డ్ సెంటర్లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పేర్లను ఊరేగిస్తూ సమీపంలోని పాలేరు నదినందు జల్దీల కలిపారు.

## నేడు భట్టిప్రోలు మండల టిడిపి పార్టీ సమావేశం: తూనుగుంట్ల సాయిబాబా



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని ఆర్యవైశ్య కళ్యా ణ మండపంలో ఉదయం 10 గంటలకు విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి వేమూరి శాసనసభ్యులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు ముందుగాభట్టిప్రోలు(రైలుపేట) గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. భట్టిప్రోలు మండలం లోని కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా సాయిబాబా ఈ సందర్భంగా కోరారు.

# ఐశ్వర్యను అభినందించిన బి.వి.రావు దంపతులు

టంగుటూరు, మేజర్‌న్యూస్: జరుగుమల్లి మండలంలోని జరుగుమల్లి గ్రామానికి చెందిన మేడికొండ ఐశ్వర్యను స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సలహాదారులు, ఇన్కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ బొడ్డు వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి సంస్థ గౌరవాధ్యక్షులు, స్ఫూర్తి విద్యా కమిటీ చైర్మన్ బొడ్డు గ్లోరీ అభినందించి సత్కరించారు. జరుగుమల్లి గ్రామానికి చెందిన ఐశ్వర్య పేదరికంలో పుట్టి పాఠశాలలో చదివి క్రీడలలో పథకాలను




సాధిస్తూనే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను కనబరిచి షైనింగ్ స్టార్ అవార్డు సంపాదించి ట్రిబుల్ ఐటీలో సీటు సంపాదించటంలో బి.వి.రావు దంపతులు ఐశ్వర్యను శాలువతో కప్పి పుష్పగుచ్ఛిమిచ్చి సత్కరించి అభినందించారు. ఐశ్వర్యకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్, కొండేపి వైకాపా మాజీ సమన్వయకర్త మాదాసు వెంకయ్య, ఐశ్వర్య కుటుంబ సభ్యులు, స్ఫూర్తి స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రేమజంట ఆత్మహత్య



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దద్దవాడ పంచాయతీ అక్కపల్లె గ్రామ సమీపంలో చెట్టుకు ఉరేసుకొని ప్రేమ జంట రాముడు, భారతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై జె.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మృతులు నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలి మండలం మాధవరం గ్రామానికి చెందిన కంబగిరి రాముడు, భారతిగా పోలీసులు గుర్తించారు. జంటకు కొన్ని సంవత్సరాలుగా సన్నిహిత సంబంధాలు ఏర్పడి అది ప్రేమగా మారింది. కానీ అప్పటికే భారతికి వేరే వ్యక్తితో వివాహం జరగడంతో పెద్దలు మందలించారు. రాముడిపై పెంచుకున్న ప్రేమతో భారతి భర్తకు రెండుసంవత్సరాల నుంచి దూరంగా ఉంటూ పుట్టింట్లో ఉంటుంది. భారతి వరసకు రాముడికి చెల్లెలు కావడంతో పెద్దలు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరువురిని విడదీస్తారని భయంతో నంద్యాల నుంచి శనివారం రాత్రి కొమరోలు మండలం అక్కపల్లె సమీపంలోకి వచ్చి భారతి, రాముడు చెట్టుకురి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడు ఆత్మహత్య చేసుకునే ముందు వాట్సాప్‌లో ఆత్మహత్య చేసుకున్న లోకేషన్‌ని తండ్రికి వాట్సాప్‌లో పంపి ఆత్మహత్య చేసుకున్నారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు వెల్లడించారు.



## విజేతలకు బహుమతులు ప్రదానం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు పురపాలక పరిధిలోని శాఖా గ్రంథాలయ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చదవడం మాకిష్టం అనే కార్యక్రమంలో భాగంగా హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులు మొదటి బహుమతి దీక్షిత రెండో బహుమతి జెస్మిత, మూడో బహుమతి ప్రేమ స్వరూప్‌లకు యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ కుటుంబ సభ్యుడు భార్గవ్ వారి సొంత నగదుతో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్.ప్రసన్నకుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బి.రామిరెడ్డి, కార్యదర్శి ఎస్‌డి ఫరూఖ్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## యారవ శ్రీనివాస్‌ను కలసిన ముస్లిం యువత

పామూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కందులవారిపల్లి ముస్లిం సోదరులు ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌ను ఆదివారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. మారుతున్న గ్రామ రూపురేఖలు, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మీ నాయకత్వంలో గ్రామానికి నూతన ఊపిరి వచ్చింది.. మేం మీ వెంటే ఉన్నాం అంటూ ముస్లిం యువత తెలిపారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందులవారిపల్లి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ జయంతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: హిందూ జాతీయవాది,భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, మాజీ కేంద్రమంత్రి శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి ఆదివారం మండల బిజెపి అధ్యక్షుడు ఇంట్ల వెంకటసత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ హిందూ మతం అభివృద్ధికి కృషిచేసిన జాతీయవాది అని భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించి, కేంద్రమంత్రిగా దేశాభివృద్ధికి విశేషకృషి చేశారని అన్నారు. మండల బిజెపి అధ్యక్షుడు ఇంట్ల వెంకటసత్యం దంపతులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# వర్కర్లందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి: డివైఎఫ్ఐ



కురిచేడు, మేజర్‌న్యూస్: స్కీం వర్కర్ల అందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య ఆదివారం కురిచేడు మండలంలో పర్యటన భాగంగా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్లు ఆశా, అంగన్వాడి, మిడ్ డే మీల్స్, వివోఏలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వర్తించే విధంగా అమలు చేయాలని డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అన్నారు. దీని కోసమే కురిచేడులో సిఐటియు ఈనెల 9న సమ్మె ప్రచార జాతను నిర్వహించారు. ఈనెల తొమ్మిదో తేదీన దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం పంచాయతీ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మిడ్ డే మీల్స్, ఆశా వర్కర్లు, ముఠా కార్మికులు, తాపీ మేస్త్రీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు వీరందరికీ కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, రైతులకి గిట్టుబాటు ధరల చట్టం చేయాలని ఆయన అన్నారు. కార్మిక సోదరులందరూ తప్పనిసరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.రమేష్, రూబెన్, ఉప్పు నారాయణ, ఫణి కుమార్, అశోక్, బెంజిమెన్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లికి సారె ఉత్సవం





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని డిజిపేట రహదారి కెజిబివి సమీపంలోని శ్రీగంగమ్మతల్లి దేవస్థానం నందు అమ్మవారికి ఆదివారం ఆషాడ మాసం సారె ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళలు పెద్దయెత్తున యాదవబజార్ నాగార్పమ్మ దేవస్థానం నుండి అమ్మవారికి చీరె, గాజులు, పూలుపండ్లు, గాజులు, ఫలహారం తదితర సారె తీసుకుని ఉత్సవంగా దేవస్థానం వరకు వచ్చి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సి.ఎస్.పురం పరిసర గ్రామాల ప్రజలు భారీసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేశారు. ఈ సందర్భంగా ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై సైదుబాబు

**- ప్రాణాలు కాపాడిన ఫైర్ మ్యాన్ చిరంజీవి**



మార్కాపురం, మేజర్‌న్యూస్: యాక్సిడెంట్ జరిగిన క్షణంలోనే స్పందించిన మార్కాపురం ఎస్సై సైదుబాబు అపస్మారస్థితిలో ఉన్న బాధితుడిని గుర్తించిన ఫైర్ డిపార్ట్‌మెంట్ కానిస్టేబుల్ వి.చిరంజీవి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఘటన మానవత్వానికి నిదర్శనం అయ్యింది. పోలీసుల్లో కఠినత్వమే కాదు, మానవత్వం కూడా మాతోనే ఉంది' అని చెబుతున్నారు ఎస్సై సైదుబాబు.



## కూటమి పాలనలో ప్రజలంతా సుభిక్షం

**మొదటి పేజీ తరువాయి**

పేదల ఆకలి తీర్చితే జగన్ అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతున్నారు. పి-4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు.



## వివాహ వేడుకలో దద్దాల

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని వాలిచర్ల పంచాయతీలో కత్తి వంశీ, ఏస్తేరు కుమార్తె కత్తి సన్నుతి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధువును వైయస్ఆర్‌సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, గాండ్లపర్తి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ కత్తి మరియరాజు, మద్ది తిరుపతయ్య, రుద్రపాటి శోభసాల్మన్ రాజు, కలికాయ నారాయణ, పెరుగు మునిసలయ్య, పల్నాటి భాస్కర్ రెడ్డి, గొసుల రాఘవరెడ్డి తమ్మనేని శివరామిరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, కత్తి లాజరు, మల్లెల వెలుగొండయ్య, కత్తి ప్రకాశం, కత్తి అసోర, బేతం వెంకటరత్నం, కత్తి ఏలియా, కత్తి పిచ్చయ్య, ఉస్తెల గోపి, గంగిరెడ్డి నరసారెడ్డి, కామనబోయిన పిచ్చయ్య, వెన్న వెంకటస్వామి రెడ్డి, కత్తి సోమయ్య, కత్తి మాణిక్యాలరావు, కందె సింహాద్రి, కందె మహేష్, కందె వెంకటరాజు, కందె మహేష్ బాబు, మద్రి శ్రీను, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను, మోటు హరి తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి సారె సమర్పించిన మహిళా భక్తులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆషాఢ మాస పర్వదినం సందర్భంగా భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో వేంచేసి యున్న పోలేరమ్మ అమ్మవారికి ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ రాయన ప్రసాదరావు ఆధ్వర్యంలో పలువురు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆదివారం ఉదయం స్థానిక రామాలయం వద్ద నుండి అనేకమంది మహిళలు పాల్గొని సారె చీర పసుపు కుంకుమ లతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారెను(బోనాలు) సమర్పించారు.ఈ కార్యక్రమంలో పరిశ కృష్ణ,మల్లోలు రాంబాబు,మల్లోలు ఆదిలక్ష్మి (ఒకటవ వార్డ్ మెంబర్ ) పడమటి నాంచారయ్య,బెల్లంకొండ కోటేశ్వరరావు,పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కుక్కను ఢీకొని చీరాల్లో నిలిచిన వందే భారత్ రైలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఫైర్ ఆఫీస్ వద్ద గల రైల్వే గేటు వద్ద వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఒక్కసారిగా నిలిచిపోయింది. విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ ఇంజన్ ఏయిర్ బ్రేక్ పట్టివేయడంతో ఒక్కసారిగా నిలిచిపోయింది. సుమారు 20 నిమిషాలపాటు రైలు నిలిచిపోయింది. చీరాలలో వంద్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాప్ లేదు. అయితే కుక్కును ఢీ కొట్టడంతో ఏయిర్ బ్రేక్ పట్టివేయడంతో రైలు నిలిచిపోయినట్లుగా రైల్వే అధికారులు తెలిపారు. స్పందించిన వందే భరత్ ఎక్స్‌ప్రెస్ లోకో పైలెట్లు, రైల్వే సిబ్బంది మరమ్మత్తులు నిర్వహించడంతో యధావిధిగా రైలు ముందుకు సాగింది.

## మిస్ ఫైర్‌తో జవాను రవి మృతి



నగరం, మేజర్‌న్యూస్ : బాపట్ల జిల్లా, నగరం మండలం, చిరకాలవారిపాలెం గ్రామానికి చెందిన ఉప్పాల రవి మిస్ ఫైర్ కారణంగా మరణించారు. గత 5 సంవత్సరాలుగా మద్రాస్ రెజిమెంట్‌లో సిపాయిగా చేరిన రవి ప్రస్తుతం జమ్ము కాశ్మీర్ రెజిమెంట్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శనివారం మిస్ ఫైర్ కారణంగా మృతి చెందినట్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి రహంతుల్లా తెలిపారు. అకాల మరణం పొందిన రవి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దు:ఖంలో నిమగ్నమయ్యారు. రవి పార్థివదేహాన్ని సోమవారం ఉదయం జమ్ము ఎయిర్‌పోర్టు నుంచి తీసుకుని సాయంత్రానికి హైదరాబాద్ చేరుతుందని, అక్కడి నుంచి అంబులెన్స్ ద్వారా రోడ్డు మార్గంలో స్వగ్రామమైన చిరకాలవారిపాలెం చేరుతుందని, మంగళవారం ఉదయం చెరుకుపల్లి నుంచి స్వగ్రామానికి ర్యాలీగా తీసుకువస్తారని కార్యదర్శి రహంతుల్లా తెలిపారు.

## వైసిపి పెద్దలకు ధన్యవాదాలు: ధనకోటి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామానికి చెందిన వెలిచర్ల ధనకోటికి వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పదవికి ఎంపిక చేసినందుకు పార్టీ నేతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ సెక్రటరీగా నియమించిన పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్‌కి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, గ్రామ స్థాయిలో పార్టీకి మరింత బలం చేకూర్చేందుకు నా సేవలను రెట్టింపు చేస్తానని పార్టీ నేతలకు, కార్యకర్తలకు తెలిపారు.



## సుపరిపాలనతో అభివృద్ధికి నాంది

**- నారపుశెట్టి పాపారావు**

దర్శి, మేజర్‌న్యూస్: సుపరిపాలతో రాష్ట్ర అభివృద్ధికి నాంది అని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో శరవేగంతో రాష్ట్ర అభివృద్ధి చెందని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశాలతో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని లంకోజనపల్లె గ్రామం నందు ఇంటింటి కార్యక్రమంను దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాపారావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను పూజా తప్పకుండా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నాడు అని అన్నారు. కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, నారపుశెట్టి శెట్టి మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు మావిళ్ళ సిద్దయ్య, కొరివి రామ కోటయ్య, మార్కు నెహెమ్యా, గొర్రె సుబ్బారెడ్డి, అంక య్య, జూపల్లి కోటేశ్వరరావు, ఆకుమల్లి కోటయ్య, రామ్ కోటయ్య, బాల గురవయ్య, నారాయణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఫ్లోరైడ్ సమస్యకు విముక్తి కల్పించేందుకు చర్యలు

- పంచాయతీరాజ్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్
- ఎమ్మెల్యే ఉగ్రతో కలసి ప్రత్యేక బృందం పర్యటన









కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజక వర్గంలో ఫ్లోరైడ్ సమస్యకు విముక్తి కల్పించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ రాజ్ డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్ అన్నారు. మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో కనిగిరి ప్రాంత ఫ్లోరైడ్ సమస్యలపై ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి వినతిపత్రం అందజేశారు. 48 గంటలు గడవక ముందే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యపై అధికారుల బృందం పర్యటించి ప్రత్యేకంగా అధ్యయనం చేస్తుంది. అందులో భాగంగా కనిగిరి మండలం దిరిశవంచ, పునుగోడు, గురవాజీపేట గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించారు.గ్రామాల్లో ఉన్న తాగు నీటి పైప్లైన్లు, నీటి వసతి, భూగర్భ జలాలు, ఫ్లోరైడ్ శాతం తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ షణ్ముఖ కుమార్ మాట్లాడుతూ కనిగిరి ప్రాంత ఫ్లోరైడ్ సమస్యలపై ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఇటీవల వివరించారన్నారు. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు కనిగిరి నియోజక వర్గంలో నీటి వనరులు, వాటి లభ్యతను పరిశీలిం చి, నీటిలో ఫ్లోరైడ్ శాతం లెక్కించేందుకు ల్యాబ్ కి పంపడం జరుగుతుందన్నారు. కనిగిరి నియోజక వర్గంలో గడచిన పదేళ్ళుగా నీటి ఫ్లోరైడ్ పై సమగ్ర అధ్యనం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పర్యటన లో పిఆ ర్ అండ్ ఆర్‌డి అడిషనల్ కమీషనర్ శివ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్‌ఎస్ ఈ.బాలశంకరరావు, ఈఈ సురేష్ బాబు, డ్వామా పిడి జోసెఫ్, ఆర్‌డ బ్ల్యూఎస్ డీఈ విశ్వనాథ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మోపర్రులో సుపరిపాలనలో తొలి అడుగు





అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండలంలోని మోపర్రు గ్రామం లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం మరియు పల్లె పండుగలో భాగంగా రూ 25 లక్షల వ్యయంతో నిర్మించిన సి సి రోడ్లను వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అమృతలూరు మండలం మోపర్రు గ్రామము లోని ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి అలాగే వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. సమావేశంలో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు మీద ఉంది. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు మండలం మోపర్రు గ్రామము లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఏకాదశి పండుగ సందర్భంగా త్రిపురాంతకం మండలంలో స్వయంభూగా వెలసిన త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వార్లను శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయాలను తొలి ఏకాదశి పర్వదినాల దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తులు ఉపవాసాలతో సాంప్రదాయబద్ధంగా అధిక సంఖ్యలో వచ్చి ఉభయ దేవాలయాలను శివ శివ హరహర అంటూ దర్శించుకున్నారు. శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి ఆలయంలో శివపార్వతులను దర్శించుకున్న అనంతరం ఆలయంలోని అపరాధేశ్వర స్వామి కాలభైరవ స్వామి, దక్షిణామూర్తి స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. తొలి ఏకాదశి వైష్ణవ ఆలయాలైన శ్రీవెంకటేశ్వర స్వామి, లేదా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తే కోరిక కోరికలు నెరవేరదంతో పాటు ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండవచ్చునని అపారమైన నమ్మకంతో పూర్వం నుండి వస్తున్న ఆచారం ప్రకారం పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అమ్మవారి ఆలయంలో ఉత్తర దిశగా ఉన్న క్షేత్రపాలకురాలైన శ్రీ చిన్న మస్తా దేవి అమ్మవారి దగ్గర ప్రత్యేకంగా లక్ష కుంకుమార్చన లక్ష గులాబీలు మల్లెపూలలతో ప్రత్యేక అర్చనలు నిర్వహించి అమ్మవారికి ప్రీతిపాత్రమైన నైవేద్యాలను చెల్లించి పూజలు నిర్వహించారు. ఈ పూజలను ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి పాలంక ప్రసాద్ స్వామి సంప్రదాయబద్ధంగా వేదమంత్రాలతో పూజలు నిర్వహించి పూజలు చేయించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ ఉభయ దేవాలయాలను దర్శించుకుని వచ్చిన భక్తులకు దేవాలయ అధికారి రంగరాజు, సిబ్బంది భక్తులకు సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు సుధూర ప్రాంతాల నుంచి వచ్చి చరిత్ర ప్రసిద్దిగాంచిన ఈ సేవ క్షేత్రాన్ని శక్తిపీఠమైనటువంటి బాలా త్రిపుర సుందరి దేవి ఆలయాన్ని దర్శించుకున్నారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ వర్గాల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గిద్దలూరు పట్టణం, 20వ వార్డులోని ఎస్టీ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని గురించి మహిళలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ వస్తుందని చెప్పిన మాట ప్రకారం పెంచిన పెన్షన్లను పంపిణి చేస్తున్నామని, అదే విధంగా కులమ తాలకు, అతీతంగా పార్టీలకు అతీతంగా, తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి వారి తల్లుల ఖాతాల్లో నగదును జమ చేయటం జరిగిందని, దీపం పథకం ద్వారా మహిళలకు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కావడి గురువయ్య, బద్రి బాషా, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామన్నపేటలో 'సుపరిపాలనలో తొలి అడుగు'



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్నపేట పంచాయితీ పరిధిలోని శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి ఆర్చి వద్ద ఆదివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య ఆదేశాల మేరకు వేటపాలెం టిడిపి నాయకులు బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రయ్య, మండల టిడిపి అధ్యక్షులు బొగ్గులపాత సారధి, రామన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు శివశంకర్ రావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్ణ ప్రసాద్ టిడిపి నాయకులు గొల్లపల్లి కృష్ణవర్మ, సతీష్ చిన్న సాంబయ్య, తాతాచార్యులు, జనార్ధన్, యలమంద, పులి కోటేశ్వరరావు, బి.శ్రీనివాస్, బైనమల్లికార్జున, దుర్గ, వేటపాలెం పార్టీ మహిళ నాయకురాలు ఎర్ర శివ నాగమల్లేశ్వరి, బిజెపి నాయకులు శివాజీ, జనసేన యువనాయకులు కర్ణ తేజ, శివ, ఉమ్మటి వర్మ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సమ్మెతో మోదీ ప్రభుత్వంపై సమరశంఖం

దర్శి, మేజర్‌న్యూస్: మోదీ కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక విధానాలపై సమరశంఖం మోగిస్తున్నామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ అన్నారు. 4లేబరు కోడ్స్ రద్దు చేయాలని జూలై 9న జరిగే సమ్మెలో శ్రామిక వర్గం అందరూ పాల్గొనాలని ప్రకాశం జిల్లా ప్రచార జీపు యాత్ర దరిశి కి చెరుకున్న సందర్భంగా గడియారం స్థంభం సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29చట్టాలు శ్రామికులకు అండగా ఉన్నాయని అంబాని, అదానీలకు దేశ సంపద దోచి పెట్టడం కోసం బిజెపి ప్రభుత్వం 2020లో పార్లమెంటులో చర్చలేకుండా మంద బలంతో బలవంతంగా ఆమోదించిందని పని గంటలు పెంచడం, యూనియన్ హక్కు లేకుండా చేయడం, వేతనాల చట్టం రద్దు, లేబర్ డిపార్టు



మెంట్ లేకుండా చేయడం, పని భద్రత చర్యలు రద్దుతో కార్మికులు బానిసల వ్యవస్థకి మోదీ బాటలు వేస్తున్నారని విమర్శించారు. దరిశి నియోజక వర్గ సిఐటియు నాయకులు తాండవ రంగారావు మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, టైం స్కేల్, అప్కాస్‌లలో ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న కార్మిక, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, అంగన్ వాడీ, ఆశా, మిడ్డేమీల్స్, విఓఏ కార్యకర్తలకు వేతనాలు పెంచాలని, ఆటో,ముఠా, బిల్డింగ్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, కొత్తగా తెచ్చిన మోటర్ వాహన చట్టంతో చలనాలు, లైసెన్స్‌లు, ఆర్.టి.ఓ, పోలీసులు వేదింపులు, కేసులు ఎక్కువై బ్రతక లేక పోతున్నారని ఈ సమస్యలపై సమ్మె 9న జరుపుతున్నామని, దరిశి నియోజక వర్గం 5 మండల కేంద్రాలలో సిఐటియు కార్మిక ప్రదర్శనలు, తహశీల్దార్ ఆఫీసు వద్ద ధర్నాలు చేసి సమస్యలపై అర్జీలు ఇస్తామని తెలిపారు. ఈ ప్రచార సభలో సిఐటియు అధ్యక్ష, కార్యదర్శి షేక్ కాలేబాషా, ఉప్పు నారాయణ, కె.వి.పిచ్చయ్య, గర్నిపూడి జాన్ సామ్యేల్, గోగు వెంకయ్య, చిట్లా ఆది నారాయణ, మాలకొండయ్య, పి.రూబేన్, నరేంద్ర, యలమందా రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



# త్యాగానికి ప్రతీక మొహరం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మహోన్నత త్యాగానికి ప్రతీక మొహరం అని ఇస్లాం ధర్మ సంస్థాపన కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇమామ్ హుస్సేన్ ఆయన అనుచరులు చేసిన మహోన్నత త్యాగాలను మొహరం సందర్భంగా స్మరించుకోవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ప్రేమ త్యాగం శాంతి సందేశాన్ని తెలిపిన మొహరం ప్రపంచ మానవాళికి స్ఫూర్తి దాయకమని ముస్లిం సోదర సోదరీమణులందరికీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు టిడిపి సన్నాహక సమావేశం

## హాజరుకానున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

## పార్టీ శ్రేణులు హాజరు కావాలి: పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపు



పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై టీడీపీ సన్నాహక సమావేశం నేడు ఉదయం 10 గంటలకు పామూరు మండల టీడీపీ కార్యాలయంలో జరుగుతుందని మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. ఇంటింటా ప్రచారంపై కార్యాచరణ, బూత్ స్థాయిలో తగిన ఏర్పాట్లపై చర్చిస్తామని వివరించారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, బూత్ కమిటీ నాయకులు, మహిళా శ్రేణులు తప్పకుండా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# నగదు బదిలీ వద్దు .. ప్రజా పంపిణీనే ముద్దు



దొనకొండ, మేజర్‌న్యూస్: నగదు బదిలీ పేరుతో ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసే ఆలోచన విరమించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆదివారం దొనకొండలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కుందుర్తి అనిల్ అధ్యక్షతన ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే అది పేదల ఆకలి సమస్యను పెంచడమే కాక రైతు పండించిన ధాన్యానికి కూడా గిట్టుబాటు ధర ఉండదన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఖరీఫ్ రబీ రెండు సీజన్లో కలిపి రాష్ట్రంలో 50 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించిందని ప్రజా పంపిణీ వ్యవస్థ లేకపోతే అంత మొత్తంలో ధాన్యాన్ని సేకరించే అవకాశం ఉండదని ఫలితంగా గిట్టుబాటుకాక రైతులు దెబ్బతింటారన్నారు. నగదు బదిలీ పథకంతో చౌక ధరల దుకాణాలు తొలగిస్తే నిత్యవసర వస్తువులు బ్లాక్ మార్కెట్‌కు తరలించబడి ప్రజలు కొనలేని స్థితి ఏర్పడుతుందని అన్నారు. ఆహార భద్రత చట్టాన్ని సక్రమంగా అమలులోకి తెచ్చి 14 రకాల నిత్యావసర వస్తువులను పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల కార్యకర్తలు యం.అంజి బాబు, మేళం సంతోష్, శ్రీనివాసరావు, వెంకటయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల విశ్రాంత బస్ షెల్టర్ ప్రారంభం



సి.ఎస్.పురం,మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీ తిమ్మరాజుపల్లె గ్రామంలో గ్రామానికి చెందిన దనేకుల వెంకటయ్య, వెంకటమ్మల జ్ఞాపకార్థం కుమారులు స్వంతంగా నిర్మించిన ప్రయా ణీకుల విశ్రాంత బస్ షెల్టర్ ఆదివారం కనిగిరి నియో జకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ, పంచాయతీ సర్పంచ్ పందిళ్ళ నాగమణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా సర్పంచ్ పందిళ్ళ నాగమణి ఆధ్వర్యంలో నాయకులు దద్దాలకు ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానిక పోలేరమ్మ, చౌడేశ్వరిదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలుచేశారు. ఈసందర్భంగా దేవస్థానం నిర్వాహకులు దద్దాలను నాయకులను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం బస్ షెల్టర్ ప్రారంభించిన దద్దాల మాట్లాడుతూ సమాజసేవలకు దాతల సహకారం అభినందనీయమని ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు గ్రామాభివృద్ధి సమాజసేవలకు చేయూతనివ్వాలని స్వంతఖర్చుతో బస్ షెల్టర్ నిర్మించిన దాతలు వెంకటయ్య కుమారులను అభినందించారు. అనంతరం పెదరాజుపాలెం యస్సీకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న చర్చి పనులు పరిశీలించి చర్చి నిర్మాణానికి దద్దాల ఒకలక్ష రూపాయలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దద్దాలనారాయణ, సర్పంచ్ పందిళ్ళ నాగమణి,జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికెల గురవయ్య, నాయకులు బి.తిరుపతి రెడ్డి, మన్నేపల్లి పెద్దన్న, బి.వెంకటయ్య,ముప్పాళ్ల వసంత రాజు, యం.ఆటేలయ్య, పులిమి ఆదినారాయణ,మద్ది రామయ్య, దుద్దుకూరి శ్రీను, బి.దేవరాజు, మోరాల్జీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలన కూటమితోనే సాధ్యం: తమ్మనేని



కనిగిరి, మేజర్‌న్యూస్: సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సుసాధ్యమని పట్టణ టీడీపీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఒకటవ వార్డు 144 బూత్ పరిధిలో ఆదివారం ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి సంవత్సర కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బాలబాబు, బూత్ ఇంచార్జి నరసింహా, కో యూనిట్ ఇంచార్జి దుర్గా, నాగమణి, ఫాతిమా, లక్ష్మీనారాయణ, కిరణ్, జానీ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి శుభాకాంక్షలు : గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. ఈ ఏకాదశిని ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ దర్శి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆ మహావిష్ణువును ప్రార్థిస్తూ ప్రజలందరికీ పవిత్రమైన తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలను డాక్టర్ లక్ష్మి తెలిపారు.

# కూటమి రాకతో రాష్ట్రప్రగతి: జడ్పిటిసి నర్రా సుబ్బయ్య

నిజాంపట్నం, మేజర్ న్యూస్: మా గ్రామానికి త్రాగు నీరు రాక ఇబ్బందులకు గురవుతున్నాము అంటూ దర్వేజిపాలెం గ్రామస్తులు, మహిళలు ఆందోళనకు దిగారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిజాంపట్నం పంచాయితీ దర్వేజిపాలెంలో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న మహిళలు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ ఫలాలు మాకు అందుతు న్నాయని కానీ మా గ్రామంలో 150 కుటుంబాలు 500 పైగా జనాభా కలిగిన మా దర్వేజిపాలెం గ్రామ ప్రజలకు గత కొన్ని సంవత్సరాలు నుండి త్రాగునీరు చుక్క నీరు రాక ఇబ్బందులు పడే





పరిస్థితి నెలకొంది అని వారు వాపోయారు. అప్పట్లో మా సమస్య ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ గ్రామ సమస్య తీర్చే విధంగా చర్యలు చేపడతానని లేకుంటే నా సొంత నిధులతోనైనా మీ గ్రామంలోని నీటి సమస్య తీర్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని నాయకులకు గ్రామస్తులు గుర్తు చేశారు. విన్న సుబ్బయ్య మాట్లాడుతూ మీ గ్రామానికి తాగునీటి కొరత సమస్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరుడు శివప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్తానని సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం టిడిపి పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్ బాబు, ఫైబర్ బోట్లు అసోసి యేషన్ యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపి, కేశన బాబురావు, గ్రామ టిడిపి నాయకులు జానీ, రెహమాన్, మస్తాన్వలి, హిదయతుల్లా, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: జనసంగ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా చీరాల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలలో ముఖర్జీ ఆలోచనలు మనందరికీ కనిపిస్తాయని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అందిస్తున్న పాలన ముఖర్జీ ఆశయాలతో ముందుకెళు తుందని చెప్పారు. నాయకులు బండారుపల్లి హేమంత్ కుమార్, కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు, గుద్దంటి భవాని, బక్కా మనోహర్ రెడ్డి, శంకర్ శెట్టి నాగేశ్వరరావు, గోలి సాయిరాం, అవ్వారు హనుప్రసాద్, స్వర్గం వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య , అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.



## పెంపుడు జంతువుల పట్ల ప్రేమ, ఆప్యాయతలు చూపించాలి: నారపుశెట్టి పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: పెంపుడు జంతువుల పట్ల ప్రేమ ఆప్యాయతలు చూపించాలని దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు అన్నారు. దర్శిలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పశువర్ధక శాఖ ఏడీ పురుషోత్తమరాజు బొట్లపాలెం పశువైద్యులు బసవయ్య పాల్గొన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న పెంపుడు కుక్కకు వ్యాక్సిన్ వేయి ంచాలని దాని ద్వారా ర్యాబీసేస్ వ్యాధి సోకదని అన్నారు. కార్యక్రమంలో ప్రజ లు అధిక సంఖ్యలో పాల్గొని వారి పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్‌ను వేపించారు.



## పశు వైద్యశాలలో జూనోసిస్ డే వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రపంచ జూనోసిస్ దినోత్సవ వేడుకలు ఆదివారం మండలంలోని డిజిపేట పశువైద్యశాలలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని తొమ్మిది పెంపుడు కుక్కలకు పద్నాలుగు వీధి కుక్కలకు యాంటీరాబిస్ ఇంజక్షన్లు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ కుక్కలకు యాంటీరాబిస్ వ్యాక్సిన్ వేయడం వలన కరచినపుడు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని అదేవిధంగా కుక్కలు విశ్వాసంగా అతిజాగ్రత్తగా ఉండి రాత్రివేళల్లో ప్రజలను కాపాడుతాయని కుక్కలను జాగ్రత్తగా పెంచాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, పశువైద్య సిబ్బంది శివనారాయణ, వెంకటేశ్వర్లు, వినీత్, హనుమంత్, నవీన్, తిరపతయ్య, స్థానికులు పాల్గొన్నారు.

## బసవయ్య సేవలు మరువలేనివి: మాజీ ఎమ్మెల్యే పాపారావు

దరిశి, మేజర్‌న్యూస్: అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి బసవ య్య వన్నె తెచ్చారని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. స్థానిక వాసవి కళ్యాణ మండపం లో జరిగిన చీదెళ్ల బసవ



య్య పదవి విరమణ సన్మాన సభా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి బసవయ్య చేర్చారని అన్నారు. అనంతరం బసవయ్య శేషారత్నం దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

చీరాల, మేజర్‌న్యూస్: భారత ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చీరాల పట్టణంలో స్థానిక ముక్కోనపు పార్క్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాతల్లో బాబూ జగ్జీవన్‌రామ్ ఒకరిని,అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకున్నారని చెప్పారు. జాతీయోద్య మంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని, దేశ రాజ కీయాల్లో ఒక సరికొత్త నినాదంగా ముం దుకె ళ్లిన గొప్ప ఆదర్శమూర్తి అని కొనియా డారు. 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని తీసుకు వస్తున్న సందర్భంలో ఆల్ ఇండియా అణగారిన వర్గాల



సమాఖ్య'ను ఏర్పాటు చేసి దళిత బహు జన వర్గాలను జాతీయ స్థాయిలో ఐక్యపరచే కార్యా చరణకై ఉద్యమించి ఉద్యమ కారుడు అని కొని యాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌత వరపు జనార్దన్, డైరెక్టర్ పద్మిని, పురు షోత్తం, పొత్తూరి సుబ్బయ్య, లక్ష్మీ నరసయ్య, యోహాను, సైమన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో తొలి ఏకాదశి పూజలు

చీరాల, మేజర్‌న్యూస్: తొలి ఏకాదశి పురస్కరించుకొని చీరాల పట్టణంలోని గడియారం స్తంభం సెంటర్‌లో కొలువుదీరిన శ్రీ వీరరాఘవ స్వామి దేవస్థానంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పం చామృత అభిషేకము సహస్రనామార్చన కార్యక్రమం జరి గింది. తొలి పండుగ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. అర్చకులు దిట్టకవి వాసుదేవా చార్యులు పాల్గొన్నారు.

## రామచంద్రయాదవ్‌ని సత్కరించిన కరేడు రైతులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామ రైతులు పుంగనూరు వెళ్లి రామచంద్ర యాదవ్ ను ఆదివారం కలిసి ఘనంగా సత్కరించారు. రామచంద్ర యాదవ్ నాయకత్వంలో హైవేపై నిరసన



కార్యక్రమం వల్ల రాష్ట్ర ప్రజలు అందరికీ రైతుల ఆవేదన అర్థమైనదని అందుకు కృతజ్ఞతగా ఆయనను కలవడం జరిగిందని రైతులు తెలిపారు. ఎంతోమంది నాయకులు ఉన్నా రై తుల సమస్యలు పట్టించుకోలేదని అలాంటి సమయంలో ఎంతో ధైర్యంతో హైవే మీద నిరసన కార్యక్రమం ప్రశాంతంగా జరిపినందుకు ఎప్పటికీ మర్చిపోలేమని రైతులు తెలిపారు. త్వరలో ప్రభుత్వం గానీ తమ నిర్ణ యాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరా టం చేద్దామని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు హర్షం వ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమానికి 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిలియన్ శ్రీనివాసులు నాయకత్వం వహించారు. మహిళలకు, రైతుల కు బట్టలు స్వీట్లు దేవు ని పటాలతో అందరిని ఘనంగా ఆయన సన్మానించ టంతో రైతులు ఆనందించారు. ఈ కార్యక్రమంలో నవరం పెద్ద వెంకటరావు, అల్మూర్ కృష్ణారెడ్డి, బ్రహ్మ రెడ్డి, బొమ్మి రెడ్డి అశోక్ రెడ్డి, ఒప్పనబోయిన ప్రసాదు, గోపిశెట్టి అరుణ, రాజశేఖర్ రెడ్డి, షేక్ వలి, పిగిలి శ్రీను, ఓరా శ్రీనివాసరావు, చుండూరు శ్రీనివాసాచారి, ఎస్టి నాయకుడు కత్తి బాలకోటయ్య,మల్లవరపు శ్రీనివాసులు, నవరం వెంకటే శ్వర్లు, రేగలగడ్డ రమణమ్మ, పోటు అలివేలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదానం ప్రారంభించిన మున్సిపల్ కోఆప్షన్ చింతం శ్రీను

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సయ్యద్ మకానం వద్ద పీర్ల పండగ సందర్భంగా మొక్కుబడి కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మయానా మకానం ముజావర్లు, సయ్యద్ మకానం ముజావర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదలకు 'ఏకలవ్యుడు' అందరికి ఆదర్శం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒక వ్యక్తి ఏ రంగంలోనైనా విజయం సాధించాలం టే, దానికి కృషి, పట్టుదల ఎంతో అవస రమని, ఆ కృషి పట్టుదలకు ఏకలవ్యుడే అందరికీ ఆదర్శమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు మరియు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల



అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలోని 20వ వార్డు, ఎస్టీ కాలనీలో నిర్వహించిన ఏలవ్యుని జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంఘం సోదరులకు తినిపించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తుందని, ఎస్సి, ఎస్టీల సంక్షేమా నికి కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సంఘం నాయకులు కావడి గురువయ్య, పోలా శ్రీనివాసులు, ఓబురాయి రమేష్, రాగిరి శ్రీనివాసులు, పోలా నాగేశ్వరరావు, పోలా నాగప్రసాద్, బండి వెంకటేశ్వర్లు, ఎంఆపీ కావడి వెంకటేశ్వర్లు, మరియు గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ శానేషావలి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, బిల్లా రమేష్, బూనబోయిన చంద్రశేఖర్, బద్రి బాషా, అబ్బు ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లా లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుంటి గంగాభవాని అమ్మవారి దేవస్థాన ంలో భక్తులు తో సందడి నెలకొంది ఆలయ అమ్మవారి పూజారి మెట్ల బాలరాజు యాదవ్ పి విజయలక్ష్మి అమ్మవారిని పసుపు కుంకుమ అర్చనలతో పూలదండలతో నిమ్మ కాయల దండలతో ప్రత్యేక అలం కరణ చేశారు ఆలయ అర్చకులు కామేశ్వర శర్మ ప్రకాష్ రావు పంతులు భక్తులకు గోత్రనామా



లుతో ప్రత్యేక పూజలు చేశారు .అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పొంగల్ పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ కే గురుబ్రహ్మం రికార్డ్ అసిస్టెంట్ ప్రసాద్ అన్ని ఏర్పాట్లు చేశారు.

# నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం: డాక్టర్ చాపల వంశీకృష్ణ




## మామిడిపాలెం చెరువు కట్టపై శ్రీరామ్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం మనం సొంతం అని డాక్టర్ చాపల వంశీకృష్ణ అన్నారు. ప్రతినెల మొదటి ఆదివారం ప్రత్యేకంగా వాకింగ్ చేసే వారి ఆరోగ్య సంరక్షణ కోసం నిర్వహించే ఉచిత వైద్య శిబిరం మామిడిపాలెం చెరువు సమ్మర్ స్టోరేజ్ -1 మీద నిర్వహించామని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుండి మరల రాత్రి పడుకునే వరకు ప్రతిరోజు 10 వేల అడుగులు నడిస్తే బి.పి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక సమస్యలు రాకుండా ఉంటాయని తెలియజేశారు. అలాగే శరీరానికి రక్త ప్రసరణ బాగా జరిగి ఎముకలు దృఢంగా ఉంటాయని, మానసిక సమస్యలు రాకుండా ఉంటాయని తెలియజేశారు. ప్రముఖ ప్రసూతి, స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి మాట్లాడుతూ ప్రతిరోజు నడక వలన శరీరంలో హార్మోన్ సమతుల్యత ఏర్పడుతుందని, స్త్రీలు మానసికంగా దృఢంగా ఉంటారని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మందికి ఉచితంగా బిపి, షుగర్, హెచ్‌బీ, ఎముకలపట్టుత్వ సాంద్రత పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్య సలహాలు అందించారు. వైద్య శిబిరంలో ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, డాక్టర్ షేక్ లాల్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గోపి, అనిల్, రజనీకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

పొదిలి, మేజర్‌న్యూస్: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగజీవన్ రావ్ అని అని మండల ఎంఆర్పిఎస్ నాయకులు వేల్పుల సురేష్ ఆదివారం బాబు జగజ్జీవన్ రావ్ వర్ధంతి వేడుకలు ఘనంగా ఈ సందర్భంగా స్థానిక ఏబీఎం పాఠశాల ఆవరణలోని బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలయకి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల హక్కులు, అభివృద్ధి కోసం విశేష కృషి చేసిన మహనీయులు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన పరి తప్పించారన్నారు.కార్యక్రమంలో బుదాల బెంజిమెన్ ,కొమ్ము శామ్యూల్, తంగిరాల అఫ్రెస్ , కరాటపు ఇసాక్, ఆదిమూలపు రవి, మల్లెల శ్యామ్, గజ్జా ఇమ్మానుయేలు గజ్జా చిన్న బాలసాని జుడ్సన్, వేల్పుల చైతన్య, వేల్పుల ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ నూతన కమిటీ ఏకగ్రీవం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ 2025 -26వ సంవత్సరానికి నూతన అధ్యక్షునిగా గ్రంధి పార్థసారథి, ప్రధానకార్యదర్శిగా బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి, కోశాధికారిగా పద్మనాభుని నందకుమార్‌ని పట్టణంలోని హోటల్ వర్మ గ్రాండ్ నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ప్రత్యేకంగా క్లబ్బు ఫౌండర్ కూరపాటి రమేష్గాభినందనలు తెలియ చేస్తూ మీరు సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ మన లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజెన్స్ని అన్ని స్థానంలలో ముందు ఉంచవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు పూర్వ అధ్యక్షులు గోపాలకృష్ణ, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్దన్, తాత అశోక్, పోకూరి నవీన్, క్లబ్బు సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను తరలించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాలని నిరసన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: కె.వి. అగ్రహారం వద్ద ఉన్న చీమకుర్తి మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డ్ మార్చాలని గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పొల్యూషన్ నుండి కాపాడా లని గ్రామ ప్రజలు చెత్త డంపింగ్ వద్ద నిరసన తెలియజేశారు చీమకుర్తి మున్సిపాలిటీ చెత్త డంపింగ్ యార్డ్ కె.వి అగ్రహారం గ్రామం నివాసాల దగ్గరలో ఏర్పాటు చేయడం వల్ల రోజువారీ చెత్తను తగలబెట్టడం వల్ల దాని నుండి వచ్చే దట్టమైన పొగ మంచు లాగా గ్రామం మొత్తం అల్లుకొని గ్రామ ప్రజలకు, చిన్న పిల్లలకు వృద్ధులకు ఊపిరితిత్తుల సమస్యలు, జలుబు, దగ్గు తలనొప్పి, చర్మ వ్యాధులు కళ్ళు మంటలు, అనేక అనారోగ్య సమస్యలు వస్తావని ఈపాటికి అనేకమంది అనారోగ్య సమస్యలతో హాస్పటల్ చుట్టూ తిరు గుతున్నారు. చెత్త డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుంచి తరలించాలని అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని యధా విధిగా చెత్త తగలబెట్టడం చేస్తా ఉన్నారని ఈరోజు కూడా దట్టమైనటువంటి పొగలతో గ్రామం మొత్తం అల్లుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చెత్త డంపింగ్ యార్డ్ ఇక్కడ నుంచి తరలించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వాడపల్లి ఏడుకొండలు, పల్లాపల్లి సుబ్బారావు, కోనంకి తిరుమల, తొట్టెంపూడి రామారావు, మల్లాపల్లి ఆంజ నేయులు, పల్లాపల్లి ఏడుకొండలు, అనుకు శివ,పల్లాపల్లి ఆదినారాయణ, చెన్నూబోయిన ప్రభాకరు, యానం సుబ్బారావు, గౌరబోయిన సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పురవీధుల్లో పీర్ల సేరా ఊరేగింపు



పొదిలి, మేజర్‌న్యూస్: వీర్లపండుగ పెద్ద షరిగేత్ సందర్భంగా ఆదివారం పట్టణ పురవీధుల్లో పీర్ల సేరాను ఊరేగించారు. స్థానిక పడమటిపాలెం చావడి వద్ద నుండి మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో, సందడి వాతావరణం లో పడమటిపాలెం చావడి నుండి విశ్వనాథపురం పురవీధుల్లో పీర్ల సేరా ఊరేగించారు.విశ్వనాథపురం లోని ముల్లా నాయిబ్ రసూల్ ఇంటి వద్ద పీర్ల సేరా కు నీళ్లు పోసి కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముల్లా జిలాని, వెలుగోలు శ్రీను,ముల్లా ఖయ్యు %శీ%, షేక్ సందాని, కోగర వెంకట్రావు, షేక్ షఫీ , మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శ్రీను, వెలుగోలు వెంకటేశ్వర్లు, మీరు చెప్పే సురేష్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టాభిరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రావణి దంపతులు



పొదిలి, మేజర్‌న్యూస్: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం స్థానిక గుద్దేటి వారి వీధిలో గల పట్టాభి రామస్వామి ఆలయంలో జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ వెలిశెట్టి విజయ్ గౌరి దంపతులు ప్రత్యేక పూజా, అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. జనసేన నాయకులు, ఆలయ ధర్మకర్త శ్రావణి వెంకటేశ్వర్లు, విజయ గౌరి దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు సుస్వాగతం పలికారు. కార్యక్రమంలో అగరం స్వప్న , భక్తులు పాల్గొన్నారు.

# టీస్టాల్‌ను సందర్శించిన శిద్ధా సుధీర్



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అద్దంకి రోడ్డు, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన, ఇటీవల నూత నంగా కర్నాటి సాయి కుమార్ ఆధ్వర్యంలో ప్రారం భించిన శ్రీ వినాయక దర్శి న్యూ కేఫ్ టీ స్టాల్‌ను యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్ సందర్శిం చారు. దినదిన వ్యాపార అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు అనంతరం శిద్దా సుధీర్‌ను కర్నాటి సాయికుమార్ - సురేఖ దంపతులు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.

## దాచూరి రామిరెడ్డి వైద్యశిబిరానికి విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్: దాచూరి రామిరెడ్డి రెగ్యులర్ మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం ఐదు గంటలకే నిర్వాహకులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు జిబిఆర్ ఫౌండేషన్ సహకారం, యుటిఎఫ్ సౌజన్యంతో దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపుకు 1565 మంది పేషంట్లు హాజరై వైద్య సేవలు పొందారు. ఈ క్యాంపుకు ప్రముఖ వైద్యులు డా.గోపాళం శివన్నారాయణ, డా.బి. హరిబాబు, డా. కె శ్రీధర్ బాబు, డా.రంజిత్ భాషా, డా. సుందర ప్రసాద్, డా.సమీర్‌తో పాటు పలువురు వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందించారు.



## శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసిన హరీష్



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి భక్తుడు కట్టెకోట హరీష్ వాటర్ ట్యాంకును ఏర్పాటు చేయించారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు దర్శి పట్టణానికి చెందిన కట్టే కోట హరీష్ సుమారు 75 వేల రూపాయల వ్యయంతో భక్తుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయించారు. దేవస్థానం నందు ఆరుగురు ఆరు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయించగా అందులో ఒక వాటర్ ట్యాంక్ ను హరీష్ ఏర్పాటు చేయించారు ప్రతి ఆదివారం శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో వివిధ రకాల పూల మాలలతో హరీష్ అలంకరింప చేస్తుంటాడు.

సూర్య www.suryaa.com





## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సూపరిపాలన అందిస్తుందని ఎమ్మెల్యే బి ఎం విజయకుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాత్రి చీమకుర్తి పట్టణం 6వ వార్డ్ లోని నెహ్రూ నగర్ లో "సుపరిపాలన - తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బియన్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ వారికి మరింత జవాబు దారి తనంగా ఉండేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఓటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి "సుపరి పాలన- తొలి అడుగు"కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య,,యూనిట్ ఇంచార్జి ఈర్ల నారాయణ,,ఐఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్,, టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పురి చల్లమయ్య,,యడ్లపల్లి రాంబ్రహ్మం, రావిపాటి రాంబాబు, గొల్లపూడి సుబ్బారావు,జి. కోటు, టి.రాము, కె.గంగారావు, రామారావు,, నారాయణ, శేషయ్య, ఎన్.నాగరాజు, గొల్లపూడి శ్రీనివాసరావు, సురేష్, సుధీర్, సుబ్బారావు మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాబు జగజ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం:డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: భారతదేశానికి బాబు జగజ్జీవన్ రామ్ అందించిన చాలా సేవలు చాలా గొప్పవని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీ యుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తు న్నానన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ అలుపెరుగని పోరాటం చేశారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానంఅని,జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం పునరంకితం కావడమే మనం అర్పించే ఘననివాళని డాక్టర్ లక్ష్మీ అన్నారు.







# జూనోసిస్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

## ప్రపంచ జూనోసిస్ దినోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జూనోసిస్ వ్యాధులపై పెంపుడు కుక్కల యజమానులు అవగాహన పెంచుకోవాలని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. ఆదివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా నగరంలోని సంతపేటలోని బహుళార్ధ పశు వైద్యశాలలో ఉచిత యాంటీ రేబిస్ టీకాలు కార్యక్రమం నిర్వహించారు. పెంపుడు కుక్కల యజమానులకు జూనోటిక్ వ్యాధులపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దామచర్ల జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా బహుళార్ధ పశు వైద్యశాల ఉపసంచాలకులు డాక్టర్ ఎన్. జగత్ శ్రీనివాసు వ్యవహరించి జూనోటిక్ వ్యాధులైన రేబిస్, బ్రూ సెల్లోసిస్, యాంత్రాక్స్, బర్డ్ ఫ్లూ, మెదడువాపు మొదలగు వ్యాధుల గురించి అవ గాహన కల్పించారు. విశిష్ట అతిథులుగా ఒంగోలు కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. బి రవి, డి.ఎం.హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వర్లు, యూనియన్ బ్యాంక్ రీజనల్, డిప్యూటీ జీ.ఎం రవికుమార్, ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ మెంబర్లు, డి.డి,ఆర్.ఏ.డిఎల్ డాక్టర్ షనీల, బహుళార్ధపశువైద్యశాల ఏ.డి డాక్టర్ సురేంద్ర ప్రసాద్, డాక్టర్లు వెంకట్రావు, విజయ్ కుమార్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. జూనోసిస్ డే సందర్భంగా సెయింట్ జేవియర్స్ స్కూల్ నందు 9వ తరగతి విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించి విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఆచార్య ఎన్జీరంగా ఫౌండేషన్ వారు



30 కుర్చీలు బహుమతిగా పశు వైద్యశాలకు ఇచ్చారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవ కరపత్రము, పెంపుడు కుక్కలకు ట్రీట్మెంట్ ఫైల్స్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదుపరి డాగ్ స్క్వాడ్ వందనంను ఎమ్మెల్యే స్వీకరించి ఉచిత రేబిస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో 320 పెంపుడు కుక్క లకు యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగింది.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో ముక్కోటి ఏకాదశి పండుగ పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పలు దేవాలయాల్లో భక్తులతో రద్దీగా కనబడింది. ఉల్లగల్లులోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడింది. స్వామివారాలను వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. భక్తులు పొంగల్ లో పెట్టి నైవేద్యం సమర్పించుకున్నారు అర్చక స్వాములు, నరసింహాచార్యులు, అభిషేకాలు, అష్టోత్తర నామ శతావళి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.





# శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి సేవలు చిరస్మరణీయం





ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసంఘ్ వ్యవస్థాప కులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతిని ఒంగోలులో ఆదివారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఎన్ఎస్ కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ఫౌండేషన్ ఆఫీస్‌లో నిర్వ హించిన వేడుకల్లో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జి చిత్రపటానికి కల్యాణ్ చక్రవర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'ఏక్ దేశ్ మే దో విధాన్ - ఏక్ దేశ్ మే దో నిశాన్ ఏక్ దేశ్ మే దో ప్రధాన్ నహీ చలేంగే నహీ చలేంగే' అంటూ కాశ్మీర్ కోసం పోరాడిన గొప్ప మహనీయులు అని, అందరిని ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి శ్యామ్ ప్రసాద్ ముఖర్జి అని కొనియాడారు. అనంతరం వెంకటేశ్వర కాలనీలో మొక్కలు నాటారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిలో ఉందని ఎన్డీయే కూటమి నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ లో కౌన్సిలర్ రాంబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, జనసేన నాయకులు పిల్లి రాజేశ్, బీజేపీ ఒంగోలు మండలం - 5 అధ్యక్షులు వంశీకృష్ణ, బీజేపీ, తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## డిడి కాలనీలో 'సుపరిపాలనలో తొలి అడుగు'



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అధ్యక్షతన గ్రామ గ్రామాలలో నిర్వహించారు. ఇప్పటికే పలు గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. ఆదివారం గ్రామ పార్టీ అధ్యక్షులు సింగిరి శ్రీను, గ్రామ పార్టీ కన్వీనర్ పురిని శివారెడ్డి అలియాస్ శివ ఆధ్వర్యంలో కొత్తపట్నం డిడి కాలనీ నందు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఐటిడిపి ప్రధాన కార్యదర్శి పురిని నాంచార్లు ఐటిడిపి గ్రామ అధ్యక్షులు కే.అనిల్, గ్రామ బూత్ ఇన్చార్జులు పురిని నాంచార్లు కో కన్వీనర్‌లు రామలింగం అయ్యప్ప తదితరులు పర్యటించి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## పదవీ విరమణలో శిద్ధా సుధీర్

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంలో పదవి విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు తనయుడు యువ పారిశ్రామికవేత్త శిద్ధా సుధీర్ కుమార్ పాల్గొన్నారు. దర్శి వాసవి కళ్యాణ మండపంలో జరిగిన చీదేళ్ళ బసవయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని బసవయ్య - శేషారత్నం దంపతులను శాలువతో యువనాయకులు శిద్ధా సుధీర్ కుమార్ సన్మానించారు. అనంతరం సుధీర్ బసవయ్య దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిద్ధా అభిమానులు పాల్గొన్నారు.



## సేవా సంకల్ప ట్రస్ట్ 54వ వారం అన్నదానం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు లో ఆదివారం సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహ కారంతో 54వ వారం పేద వర్గాలకు అన్నదాన వేడుకలను నిర్వహించారు. ఎన్నారై వి.అనిల్‌కుమార్ జన్మ దినోత్సవంలో భాగంగా ఈఅన్నదాన వేడుకలను నిర్వహించారు. సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పాతూరి సంపత్, చైర్మన్ శనగల వెంకటరమణ పర్యవేక్షణలో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో ఒక పక్క సేవలను, మెడికల్ క్యాంపులను, అన్నదాన వేడుకలు నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగిన అన్నదాన వేడుకలను ట్రస్ట్ చైర్మన్ శనగల వెంకటరమణ, వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరిలు ప్రారంభం చారు. కార్యక్రమంలో ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ, ట్రస్టుసభ్యులు పాల్గొన్నారు.

# వర్కర్లందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి: డివైఎఫ్ఐ




కురిచేడు, మేజర్‌న్యూస్: స్కీం వర్కర్ల అందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలి డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కేవి పిచ్చయ్య ఆదివారం కురిచేడు మండలంలో పర్యటన భాగంగా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్లు ఆశా, అంగన్వాడి, మిడ్ డే మీల్స్, వివోఏలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వర్తించే విధంగా అమలు చేయాలని డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య అన్నారు. దీని కోసమే కురిచేడులో సిఐటియు ఈనెల 9న సమ్మె ప్రచార జాతను నిర్వహించారు. ఈనెల తొమ్మిదో తేదీన దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం పంచాయతీ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, మిడ్ డే మీల్స్, ఆశా వర్కర్లు, ముఠా కార్మికులు, తాపీ మేస్త్రీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు వీరందరికీ కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, రైతులకి గిట్టుబాటు ధరల చట్టం చేయాలని ఆయన అన్నారు. కార్మిక సోదరులందరూ తప్పనిసరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.రమేష్, రూబెన్, ఉప్పు నారాయణ, ఫణి కుమార్, అశోక్, బెంజిమెన్, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై సైదుబాబు

### - ప్రాణాలు కాపాడిన ఫైర్ మ్యాన్ చిరంజీవి




మార్కాపురం, మేజర్‌న్యూస్: యాక్సిడెంట్ జరిగిన క్షణంలోనే స్పందించిన మార్కాపురం ఎస్సై సైదుబాబు అపస్మార స్థితిలో ఉన్న బాధితుడిని గుర్తించిన ఫైర్ డిపార్ట్మెంట్ కానిస్టేబుల్ వి.చిరంజీవి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన ఘటన మానవత్వానికి నిదర్శనం అయ్యింది. పోలీసుల్లో కఠినత్వమే కాదు, మానవత్వం కూడా మాతోనే ఉంది' అని చెబుతున్నారు ఎస్సై సైదుబాబు.

## వైఎస్సార్ విగ్రహాలకు కొత్త రంగులు



పుల్లలచెరువు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఈనెల 8న రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలని వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి పల్లెలో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించాలని నాయకులకు ఆదేశించారు. ఆదివారం పుల్లలచెరువు మండలంలోని అన్ని వైయస్సార్ విగ్రహాలకు నూతనంగా రంగులు వేసి జయంతి ఏర్పాటు కొత్తగా చేయాలని ఆలోచనతో నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు రంగులు వేయించారు.



## బాబు జగ్జీవన్‌రామ్‌కు టిడిపి నివాళి

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం సమీపంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడిపి నేతలు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ కేవలం రాజకీయ నాయకుడే కాదు, దేశానికి గొప్ప సేవలు అందించిన మహనీయుడు. దళితుల అణగారిన వర్గాల ఆశాజ్యోతి సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి, అని అన్నారు. కార్యక్రమంలో సయ్యద్ అమీర్ బాబు,షేక్ గౌస్ బాషా, డోలా శేషాద్రి, షేక్ హాజీ గౌస్, ఉప్పలపాటి హరిబాబు, నొస్సం నాగేంద్ర చారి, సాంబయ్య, మండ్లా రమణయ్య, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, జగదాభి రమణమ్మ పాల్గొన్నారు.

## 9న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



దర్శి, మేజర్‌న్యూస్: దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మె నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంతరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్ సిపిఐ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అప్రెంటిస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ఈ నెల 9వ తేదీన కార్మికుల కోసం కర్షకుల కోసం రైతుల కోసం సమ్మె బాట పట్టాయని ఈ సమ్మెలో కార్మికులు,కర్షకులు, ఉద్యోగులు, మున్సిపల్ వర్కర్స్, పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు ఆర్టీసీ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేసి కార్మికుల ఐక్యతను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, ఏఐటియుసి జిల్లా నాయకులు సింగరకొండ శ్రీను, జూపల్లి కోటేశ్వరరావు, వి.శ్రీను, బిజ్జాల శ్రీను, శివయ్య, ఆరునూరి బాబు, ఇత్తడి ఇర్నియా, గొంగటి శ్రీకాంత్ కార్మికులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో దద్దాల



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలంలోని వాలిచర్ల పంచాయతీలో కత్తి వంశీ, ఏస్తేరు కుమార్తె కత్తి సన్నుతి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధువును వైయస్ఆర్‌సీపీ కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాయం బలరామిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారా యణ రెడ్డి, గాండ్లపర్తి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్ కత్తి మరియరాజు, మద్ది తిరుపతయ్య, రుద్రపాటి శోభసాల్మన్ రాజు, కలికాయ నారాయణ, పెరుగు ముసలయ్య, పల్నాటి భాస్కర్ రెడ్డి, గౌసుల రాఘవరెడ్డి తమ్మనేని శివరామిరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, కత్తి లాజరు, మల్లెల వెలుగొండయ్య, కత్తి ప్రకాశం, కత్తి అసోర, బేతం వెంకటరత్నం, కత్తి ఏలియా, కత్తి పిచ్చయ్య, ఉస్తెల గోపి, గంగిరెడ్డి నరసారెడ్డి, కామనబోయిన పిచ్చయ్య, వెన్న వెంకటస్వామి రెడ్డి, కత్తి సోమయ్య, కత్తి మాణిక్యాలరావు, కండె సింహాద్రి, కండె మహేష్, కండె వెంకటరాజు, కండె మహేష్ బాబు, మర్రి శ్రీను, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను, మోటు హరి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మతల్లికి సారె ఉత్సవం






సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని డిజిపేట రహదారి కెజిబివి సమీపంలోని శ్రీగంగమ్మతల్లి దేవస్థానం నందు అమ్మవారికి ఆదివారం ఆషాడ మాసం సారె ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మహిళలు పెద్దయెత్తున యాదవబజార్ నాగార్పమ్మ దేవస్థానం నుండి అమ్మవారికి చీరె, గాజులు, పూలుపండ్లు, గాజులు, ఫలహారం తదితర సారె తీసుకుని ఉత్సవంగా దేవస్థానం వరకు వచ్చి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా సి.ఎస్.పురం పరిసర గ్రామాల ప్రజలు భారీసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేశారు. ఈ సందర్భంగా ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.



## కొటాలపల్లిలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గౌరవ శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో తెలుగుదేశం మండల నాయకులు కొండు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ, బిసి కాలనీల్లో ప్రారంభించడం జరిగింది. ఇంటింటికి తిరిగి సంవత్సర కాలంలో ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు వివరించడం జరిగింది. వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## కలనూతలలో సుపరిపాలనకు పాలన ఏడాది పూర్తి

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలనూతల గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు ఏడాది సందర్భంగా పెద్దారవీడు మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, నెల్లూరు నియోజకవర్గ పరిశీలకులు గుమ్మ గంగరాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కూటమి నాయకులు కలనూతల గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, కలనూతల గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా గుడిలో టెంకాయలు కొట్టి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.



## అమ్మవారికి సారె సమర్పించిన మహిళా భక్తులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆషాడ మాస పర్వదినం సందర్భంగా భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో వేంచేసి యున్న పోలేరమ్మ అమ్మవారికి ఆదివారం గ్రామ మాజీ సర్పంచ్ రాయన ప్రసాదరావు ఆధ్వర్యంలో పలువురు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆదివారం ఉదయం స్థానిక రామాలయం వద్ద నుండి అనేకమంది మహిళలు పాల్గొని సారె చీర పసుపు కుంకుమ లతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారెను(బోనాలు) సమర్పించారు.ఈ కార్యక్రమంలో పరిశ కృష్ణ,మల్లోలు రాంబాబు,మల్లోలు ఆదిలక్ష్మి (ఒకటవ వార్డ్ మెంబర్ )పడమటి నాంచారయ్య,బెల్లంకొండ కోటేశ్వరరావు,పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కుక్కను ఢీకొని చీరాల్లో నిలిచిన వందే భారత్ రైలు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఫైర్ ఆఫీస్ వద్ద గల రైల్వే గేటు వద్ద వందే భారత్ ఎక్స్ప్రెస్ ఒక్కసారిగా నిలిచిపోయింది. విజయవాడ నుంచి చెన్నై వెళ్తున్న ఎక్స్ప్రెస్ ఇంజన్ ఏయిర్ బ్రేక్ పట్టివేయడంతో ఒక్కసారిగా నిలిచిపోయింది. సుమారు 20 నిమిషాలపాటు రైలు నిలిచిపోయింది. చీరాలలో వంద్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాప్ లేదు. అయితే కుక్కును ఢీ కొట్టడంతో ఏయిర్ బ్రేక్ పట్టివేయడంతో రైలు నిలిచిపోయినట్లుగా రైల్వే అధికారులు తెలిపారు. స్పందించిన వందే భరత్ ఎక్స్ప్రెస్ లోకో పైలెట్లు, రైల్వే సిబ్బంది మరమ్మత్తులు నిర్వహించడంతో యధావిధిగా రైలు ముందుకు సాగింది.

## ఘనంగా ఏకాదశి పర్వదిన వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలో ఆదివారం జరిగిన ఏకాదశి పర్వదిన వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు ఉదయాన్నే పలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఏకాదశి పర్వదిన సందర్భంగా వల్లూరమ్మ గుడిలో అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టంగుటూరు గ్రామంలో ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం నిర్వహించారు.

# దార్శనికుడు డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్



## వర్ధంతి ఘన నివాళులర్పించిన వినుకొండ రాజారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు అన్నారు. గుంటూరు జిల్లా నంబూరు మాజీ యం.పి.టిసి నంబూరు వీరు రాఘావులు ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో వినుకొండ రాజారావు పాల్గొని ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రాంకి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి పూర్తిస్థాయిలో సేవలందించి 50ఏళ్ల సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా 30సంవత్సరాలు కేంద్ర మంత్రిగా చరిత్ర సృష్టించి కేంద్ర ప్రభుత్వంలో ఏ పదవి ఇచ్చిన ఆ పదవికి వన్నెతెచ్చిన గొప్ప మేధావి, స్వాతంత్ర సమరయోధుడు, మాజీ భారత ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని 1908లో బీహార్ లో జన్మించి, అక్షరం అనే ఆయుధంతో 27 సంవత్సరాలలోనే ఎమ్మెల్యేగా ఎన్నికై, అనంతరం భారత పార్లమెంట్ లో తనదైన శైలిలో సమాజానికి మేలుకరమైన అనేక సంస్కరణలు చేపట్టిన మార్గదర్శి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ అని, హక్కుల కోసం బిక్షమెతకండి పోరాడి సాధించండి అనే సూక్తిని సమాజానికి ఇచ్చిన గొప్ప దార్శనికుడని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ నంబూరు నాగేశ్వరరావు, సాంబయ్య, విజయ్‌కుమార్, ప్రసాదు, సాల్మన్, మొండితోక సుబ్బారావు, వెంకటేశ్వరరావు, కట్టపోగు నాగేశ్వరరావు, బాబు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ లక్ష్మీ సహకారంతో పేదలకు దుప్పట్లు



## ఆదివాసుల ఎరుకల సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసిన పాపారావు

దర్శి, మేజర్‌న్యూస్: మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ఆదివారం దర్శి మండల ఆదివాసుల ఎరుకల సంఘం, ఎస్‌టిఎస్‌సి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి శ్రీను, ఎస్‌టిఎస్‌సి సంఘం, ఆదివాసుల ఎలుకల సంఘం ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షుడు లోకసాని రత్నం ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిడాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు సహకారంతో 20 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌టిఎస్‌సి ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా రచయితల సంఘం నాయకుడు అట్లూరి రామారావు, ప్రముఖ సంఘ సేవకుడు జీవి రత్నంలు మాట్లాడుతూ ఏకలవ్యుడు విలువిద్యలో అర్జునునితో సమానంగా పోటీ పడే వారినివారన్నారు. ఏకలవ్యుడు విలు విద్య ఎవరు నేర్పకపోయినా ద్రోణాచార్యుడు విగ్రహమును తయారు చేసుకొని విలువిద్య నేర్చుకున్నారని వారన్నారు. ద్రోణాచారుడికి గురుదక్షిణగా తన బ్రోటన వ్రేలుకోచి దానంఇచ్చిన మహారుషి ఏకలవ్యుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇట్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించారు. అనంతరం కేకును కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. తొలుత మహర్షి ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు, కవలకుంట్ల గోవింద ప్రసాద్, గర్నిపూడి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ జాప్యంపై ప్రభుత్వ వైఖరి మారాలి



## ఎస్టీయు రాష్ట్రప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉద్యోగుల పన్నెండవ పీఆర్సీపై ప్రభుత్వ వైఖరి గర్హనీయమని, మౌనం వీడి వెంటనే కమీషన్‌ను నియమించి, 30 శాతం మధ్యంతరభృతిని ప్రకటించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆగ్రహం చవిచూడక తప్పదని ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి తెలిపారు. ఆదివారం ఒంగోలులోని సిపిఐ కార్యాలయం నందు జిల్లాఅధ్యక్షుడు కె.యర్రయ్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ 11వ వేతన సవరణ గడువు ముగిసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంత వరకు 12వ వేతన సవరణ కమీషన్ నియామకం పట్ల దృష్టి సారించకపోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. అనుభవం కలిగిన ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యలపై కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్ర కార్యవర్గసభ్యులు పి.రమణారెడ్డి, బి.వెంగళరెడ్డి, చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ సిపియస్ ను రద్దు చేసి ఓపియస్ ను అమలు చేయాలే తప్ప ప్రత్యామ్నాయాలైన జిపియస్,యుపియస్ లను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా అధ్యక్షుడు అశోక్ బాబు, జిల్లా ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి, ఉపాధ్యాయవాణి కన్వీనర్ హాజరత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మౌలాలి పాల్గొన్నారు.

## 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



దొనకొండ, మేజర్‌న్యూస్: స్కీంవర్కర్లకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ కోరారు సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక జాతా ఆదివారం మధ్యాహ్నం దొనకొండకు చేరుకుంది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా కనీసవేతనం 26వేలు నిర్ణయించిన ప్రభుత్వంఇప్పటి వరకు అమలు చేయకపోవడం ప్రభుత్వాల కార్మికవ్యతిరేక వైఖరికి అద్దం పడుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలుకు నిర్ణయించిన ఆదాయ పరిమితి కంటే తక్కువ వేతనాలు పొందుతున్న కార్మికులకు సంక్షేమపథకాలు అమలుచేయకపోవడం దుర్మార్గమన్నారు పర్మినెంట్ కాని స్కీంవర్కర్లు కార్మికులందరికి సంక్షేమపథకాలు వర్తింప చేయాలన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్‌గా తీసుకురావడంపై వ్యతిరేకించారు. కార్మిక వ్యతిరేక కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పి.రూబెన్, సిహెచ్.అంజయ్య, యు.నారాయణ, డి.వై.యఫ్.ఐ జిల్లాధ్యక్షులు కె.వి.పిచ్చయ్య గ్రామపంచాయితీ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

## టిడిపి కార్యకర్తకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పంపిణీ



పంగులూరు, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులు పడుతున్న టిడిపి కార్యకర్తకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ వో సినీ మంజూరు చేశారు. పంగులూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డెంపూడి శ్రీకాంత్ ప్రమాదంలో మోకాళ్ళకు తీవ్ర దెబ్బ తగిలింది. దీంతో నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. టిడిపి నాయకులు బాచిన చౌదరి బాబు, బాచిన త్రివేణి బాబు సంబంధిత విషయాన్ని మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన గొట్టిపాటి రవికుమార్ సియం రిలీఫ్ ఫండ్ ద్వారా హాస్పిటల్ కి 1.50 లక్షల ఎల్ఓసిని మంజూరు చేశారు. దీన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు బాచిన చౌదరి బాబు, బాచిన త్రివేణి బాబు వడ్డంపూడి శ్రీకాంత్ కు ఎల్ఓసి పత్రాన్ని అందించారు.

## తరాలకు ఆదర్శం పద్మావతి

– అభినందన సభలో గద్దె ఏడుకొండలు, ఆకుపాటి



పామూరు, మేజర్‌న్యూస్: గండికోట వెంకట పద్మావతి విద్యారంగంలో నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం ఆమె జీవితం తరతరాలకు మార్గదర్శి అని జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ గద్దె ఏడుకొండలు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అనిల్ గార్డెన్స్‌లో పదవీ విరమణ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆమెకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారావు, నీరుకట్టు రసూల్, గద్దె సుధాకర్, ఇండ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.